



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్ధిపేట

బుధవారం 18 ఫిబ్రవరి 2026


## ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా
# మారిన తెలంగాణ

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబులతో కలిసి బయో ఏషియా 2026 సదస్సు లో పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి**



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

మంగళవారం హెచ్ఐసిసి లో నిర్వహించిన "బయో ఏషియా 2026" ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 23 సంవత్సరాల క్రితం బయోఏషియా ప్రారంభమైనప్పుడు, హైదరాబాద్ అంటే చార్మినార్, బిర్యానీ, ఔషధ తయారీ ,సాఫ్ట్‌వేర్ నగరం అన్న గుర్తింపు ఉండేదన్నారు. ఈ రోజు, హైదరాబాద్ ప్రపంచ వ్యాక్సిన్ తయారీ

మిగతా 2 లో..

## మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**




**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి..**

ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి

మిగతా 2 లో..

## జనసంద్రంగా మారిన ఏడుపాయల..

**పాపన్నపేట మేజర్ న్యూస్:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల జనసంద్రంగా మారింది మారింది. రాష్ట్రం నలువైపులా నుండి భక్తులు లక్షల సంఖ్యలో అమ్మవారిని



మిగతా 2 లో..

## అంగరంగ వైభవంగా ఉమా సంగమేశ్వర జాతర ఉత్సవాలు

4లో..

## సాదాసీదాగా సాగిన 15వ సామాజిక తనిఖీ ప్రజా దర్బార్



5లో..

## ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ
# వేగవంతం చేయాలి

**అడిషనల్ కలెక్టర్ మాధురి**



**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి...**

.ఓటర్ల జాబితా సవరణకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ మాధురి సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన



మిగతా 2 లో..

## కన్నుల విందుగా
## ఉమామహేశ్వర స్వామి కళ్యాణం

**సిద్దిపేట మేజర్ న్యూస్:**

మర్కుక్ మండల పరిధిలోని అంగడి కిష్టాపూర్ గ్రామంలోని ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం ఉమామహేశ్వరుల కల్యాణ మహోత్సవం కన్నుల విందుగా జరిగింది. ఆకాశమంత పందిరి, భూదేవి అంత చాపలు, మామిడి తోరణాలు, పూల అలంకరణల మధ్య మేళతాళాలు, సన్నాయి రాగాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంలో



మిగతా 2 లో..

# ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా
# మారిన తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి..)

కేంద్రంగా నిలిచిందని వివరించారు.దూరదృష్టి గల నాయకత్వం, స్పష్టమైన విధానాలు, నైపుణ్యంతో కూడిన మానవ వనరులు, ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు ఈ బలాల ఆధారంగా హైదరాబాద్ గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు, పరిశోధన, డిజైన్‌లో విశిష్టతకు ప్రపంచ కేంద్రంగా ఎదిగింది.గత రెండు సంవత్సరాల్లోనే, జీవవిజ్ఞాన రంగంలో ₹73,000 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూఫార్మా రాజధానిగా పేరొందిన హైదరాబాద్ ను "ల్యాబొరేటరీ ఆఫ్ ది ఫ్యూచర్" గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. 2030 నాటికి లైఫ్ సైన్సెస్ రంగంలో 25 బిలియన్ డాలర్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చి... కొత్తగా 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ బయో ఏషియా 2026 వంటి సదస్సు లు హైదరాబాద్ కేంద్రంగా జరగడం మనకు గర్వ కారణమన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ల సమిష్టి కృషి తో ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా హైదరాబాద్ మారిందన్నారు. ప్రపంచ స్థాయి నగరంగా హైదరాబాద్ నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ
# వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో ఎలాంటి తప్పిదాలు లేకుండా మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేయాలన్నారు. బిఎల్ఓ లు మ్యాపింగ్ ప్రక్రియకు క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ఈఆర్ఓలు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమగ్రంగా పర్యవేక్షించి, వేగంగా పూర్తయ్యేలా సహకరించాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పూర్తి చేస్తామని తెలిపారు. మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేసేందుకు సూపర్వైజర్లు, బిఎల్ వో లు అంకితభావంతో పనిచేసేలా సంబంధిత మండలాల అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, డీఎం సివిల్ సప్లై అంబాదాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,తహసిల్దార్ లు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి




(మొదటి పేజీ తరువాయి..)

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు- కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ., ఏ.ఈ.ఆర్.ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణకు ముందుగా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకు గాను గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏ ఈ ఆర్ ఓ లు వారికి మ్యాపింగ్ చేయడంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జరిగేలా పకడ్బందీగా ప్రక్రియ చేయాలని తెలిపారు.బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని తెలిపారు. నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయం నుంచి జిల్లా ఎన్నికల అధికారి - కలెక్టర్ రాహుల్ రాజ్ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులతో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి,తాసిల్దార్ శ్రీనివాస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనసంద్రంగా మారిన ఏడుపాయల..

(మొదటి పేజీ తరువాయి..)

దర్శించుకున్నారు మన రాష్ట్రం కాకుండా కర్ణాటక మహారాష్ట్ర రాష్ట్రాల నుండి భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి భక్తులు బోనాలు భారీగా తీశారు.

ఘనంగా బండ్ల ఊరేగింపు

ఏడుపాయల వనదుర్గామాత మహాశివరాత్రిని పురస్కరించుకొని మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా జాతర నిర్వహించే సంగతి తెలిసిందే. ఇట్టి జాతరలో రెండవ రోజైన సోమవారం ఎడ్ల బండ్ల ప్రదర్శన ఘనంగా జరుగుతుంది.

జాతరలో పాపన్నపేట సంస్థానాధీశుల జోడేడ్ల బండి మొదటగా నడవగా వాటిని అనుసరిస్తూ మిగతా బండ్లు జాతరలో ముందుకు సాగాయి. అయితే సోమవారం ఉదయాన్నే పాపన్నపేట గ్రామస్తులు ఘనంగా ఊరేగింపు నిర్వహించి జాతర మహోత్సవానికి జోడెడ్ల బండిని సాగనంపారు. సాయంత్రానికి ఏడుపాయలకు చేరుకున్న సంస్థానాదిశుల బండికి ఈవో వీరేశం, తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జోడెడ్ల బండ్ల ఊరేగింపును అట్టహాసంగా నిర్వహిస్తారు. బండ్ల ముందు డప్పు చప్పుల్ల మధ్య యువకులు నృత్యాలు చేస్తూ సందడి చేస్తారు.

## కన్నుల విందుగా
## ఉమామహేశ్వర స్వామి కళ్యాణం

(మొదటి పేజీ తరువాయి..)



మునిగిపోయాయి. ఆలయం ముందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ వేదికలో ముత్యాల పందిరి కింద అర్చకులు, ఆలయ ధర్మకర్త గుండంబట్ల వెంకట నరసింహ శర్మ వేదమంత్రాల నడుమ ఉదయం 11:30 గంటలకు కల్యాణ క్రతువు నిర్వహించారు. ముందుగా పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను బాజా భజంత్రీల మధ్య ఊరేగింపుగా తీసుకువచ్చి ఆది దంపతులకు సమర్పించారు. శివనామ స్మరణతో ఆలయం మార్మోగగా భక్తజనం తిలకించి పులకించారు. కార్యక్రమానికి మెదక్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ డా. యాదవ రెడ్డి, తదితరులు హాజరై ఆశీస్సులు పొందారు అనంతరం మహా అన్నదానం నిర్వహించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా గ్రామ సర్పంచ్ కొండల్ రెడ్డి, ఆలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఘనంగా కేసీఆర్ 72 వ జన్మదిన వేడుకలు

సిద్దిపేట మేజర్ న్యూస్:


తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ 72వ జన్మదిన వేడుకలను పుల్లూరులో మాజీ సుడా చైర్మన్ మా రెడ్డి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల పరిధిలోని పుల్లూరు గ్రామంలో కేసీఆర్ జన్మదిన సందర్భంగా పుల్లూరు బండపై శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ ప్రాంతాన్ని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో ఉద్యమాన్ని చేపట్టాలని గుర్తు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చందర్రావు, ప్రభాకర్ వర్మ, ఒగ్గు మురళి, బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు ఎర్ర యాదయ్య, గ్రామ సర్పంచ్ కుంచం లతా వెంకట్, గ్రామ మాజీ సర్పంచులు గడ్డం తిరుపతిరెడ్డి, పల్లె నరేష్, మాజీ ఉపసర్పంచ్ ప్రసాద్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నక్క రాజేందర్, వార్డ్ మెంబర్లు కనకమల్లేశం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతకుంట మల్లేశం, గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రవి, రమేష్, మనీష్, ఒగ్గు రవి, భరత్, శ్రీనివాస్, యాదగిరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారంఇస్నాపూర్ మున్సిపాలిటీల బీఆర్ఎస్ నాయకులు, విజేత అభ్యర్థుల మర్యాదపూర్వక భేటీ



**రామచంద్రపురం మేజర్**

పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని జిన్నారం మున్సిపాలిటీ మరియు ఇస్నాపూర్ మున్సిపాలిటీలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన బీఆర్ఎస్ అభ్యర్థులు పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పిస్తూ బీ-ఫారమ్ అందించి, తమకు పార్టీ టికెట్ ఇవ్వడంలో కీలకంగా సహకరించినందుకు ఆదర్శ్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే జిన్నారం, ఇస్నాపూర్ మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి ఆయన చేసిన నాయకత్వం, సమన్వయం, మార్గదర్శనం ఎంతో తోడ్పడిందని అభినందించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ జిన్నారం మున్సి పాలిటీలో బీఆర్ఎస్ అభ్యర్థుల విజయంలో తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేశ్ గౌడ్ , అలాగే సిద్దిపేట ఇంచార్జ్ & మాజీ మార్కెట్ చైర్మన్ పాల సాయిరాం కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. అలాగే ఇస్నాపూర్ మున్సిపాలిటీలో కూడా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి విజయం సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన జిన్నారం మున్సిపల్ చైర్మన్ నక్కిర్తి జనార్ధన్ గారు, ఇస్నాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ మోటె శ్రీలత గార్ల ను ఘనంగా సన్మానించారు. వారి తో పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ , బీఆర్ఎస్ జిన్నారం మండల అధ్యక్షుడు రాజేష్ , బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జగన్నాథ్ రెడ్డి గారు, జిన్నారం, ఇస్నాపూర్ మున్సిపాలిటీలకు చెందిన ఎన్నికైన బీఆర్ఎస్ విజేత కౌన్సిలర్లు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. చివరగా పటాన్‌చెరు నియోజ కవర్గంలో బీఆర్ఎస్ బలాన్ని మరింత పెంచుతూ, ప్రజల సంక్షేమం కోసం అందరూ ఐక్యంగా పనిచేస్తామని నాయకులు తెలిపారు.



# మల్కాపూర్‌లో నేడు కూరగాయల మార్కెట్ ప్రారంభం



**కొండాపూర్ మేజర్ న్యూస్**

మల్కాపూర్ చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు శుభవార్త. ప్రతి బుధవారం గ్రామంలోని టీచర్స్ కాలనీ నుంచి రావ్స్ స్కూలు వరకు కూరగాయల మార్కెట్ నిర్వహించనున్నట్లు గ్రామపంచాయతీ ప్రకటించింది. ప్రజలు తాజా కూరగాయలను తమ గ్రామంలోనే సులభంగా కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. నేడు 4 గంటలకు నిర్మలా జగ్గారెడ్డి (TGIIC చైర్మన్) చేతుల మీదుగా మార్కెట్‌ను ప్రారంభించనున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని గ్రామపంచాయతీ మల్కాపూర్ కోరింది.



# డివిజన్లోని ప్రభుత్వ భూములు జిహెచ్ఎంసి కి అప్పగింత

**ప్రభుత్వ భూముల ఆక్రమణలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవు**

**టౌన్ ప్లానింగ్ ఏసిపి పవన్ కుమార్**



**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం డివిజన్ లోని ప్రభుత్వ భూముల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని టౌన్ ప్లానింగ్ ఏసిపి పవన్ కుమార్ అన్నారు. మంగళవారం డివిజన్లోని సర్వే సంఖ్య 284 లో 28.5 గుంటలు, సర్వే సంఖ్య 243లో 10.5 గుంటల భూమిని రెవెన్యూ యంత్రాంగం కాపాడి వాటికి సంబంధించిన పంచనామా పత్రాలు అధికారిక ఉత్తర్వులతో టౌన్ ప్లానింగ్ ఏసీబీ పవన్ కుమార్ కు స్వాధీనం చేశారు. డివిజన్ లోని విలువైన భూములను పటిష్టంగా రక్షించేందుకు త్వరలో వాటిలో నర్సరీ ఏర్పాటు చేసి ప్రహరీ గోడను నిర్మించి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని అసిస్టెంట్ కమిషనర్ నర్సింలు పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తులు భూముల అన్యాక్రాంతానికి పాల్పడితే ఉపేక్షించేది లేదని చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అధికారి పవన్ కుమార్ హెచ్చరించారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది నవీన్, మున్సిపల్ సిబ్బంది ప్రశాంత్, శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.


**బహిరంగ ప్రకటన**

నా క్లయింట్ శ్రీ పోచారం రాజేశ్వర్ S/o పోచారం లింగమయ్య, R/o. H.No.3-5-78/1/D/2/A/1, వీరభద్ర నగర్, సంగారెడ్డి, తెలంగాణ రాష్ట్రం, 27-01-2026 న తన నివాసం సంగారెడ్డి నుండి పటాంచెరుకు తన వ్యాపార ప్రయోజనం కోసం తన బైక్‌పై ప్రయాణిస్తుండగా, తన కవర్ను పోగొట్టుకు న్నానని, అందులో ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ అంటే రిజిస్టర్డ్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ నం.10301 ఆఫ్ 2018, తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి పట్టణం మరియు జిల్లా, రాజంపేటలో ఉన్న సర్వే నం.312లోని నం.1/A ప్లాటుకు సంబంధించి, నా కయింట్ కూడా 02-02-2026న తన ఫిర్యాదు ద్వారా P.S. సంగారెడ్డి పట్టణానికి ఫిర్యాదు చేశాడని సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

చివరి ప్రయత్నంగా నా క్లయింట్ సాధారణ ప్రజలను అభ్యర్థిస్తున్నది ఏమిటంటే, ఎవరైనా వ్యక్తి/సంస్థ/కంపెనీ పైన పేర్కొన్న పత్రాలు (అసలు) కనుగొన్నట్ల యితే, వాటిని క్రింద సంతకం చేసిన వారిని సంప్రదించి తిరిగి ఇవ్వమని కోరుతు న్నాను. వారు అలా చేస్తే వారికి తగిన బహుమతి ఇవ్వబడుతుంది.

సం/-

**ముక్తార్ అహ్మద్,** బి.ఎ., ఎల్.ఎల్.బి.
అడ్వకేట్,
R/o. ఇం.నం.5-3-195/1,
శాంతి నగర్, జహీరాబాద్ టౌన్,
సంగారెడ్డి జిల్లా-502220.
సెల్ నం. 9948035652


# కె సి ఆర్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించని బి ఆర్ ఎస్ నాయకులు

**కొండాపూర్ మేజర్ న్యూస్**

తెలంగాణ సాధన కోసం ఉద్యమం నడిపి రాష్ట్రాన్ని సాధించిన నాయకుడిగా, వరుసగా పది సంవత్సరాలు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రభుత్వం నడిపించి పార్టీని బలంగా నిలబెట్టిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టినరోజును గతంలో మండలంలో ఘనంగా నిర్వహించేవారు. పార్టీ అధికారంలో ఉన్న సమయంలో స్థానిక నాయకులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకాలు చేసి, కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వేడుకలను ఘనంగా జరిపేవారు. అయితే ప్రస్తుతం మండల పరిధిలో ఎక్కడా పుట్టినరోజు వేడుకలు కనిపించకపోవడం పార్టీ శ్రేణుల్లోనే చర్చకు దారి తీసింది. అధికారం లేకపోవడమే కారణమా? లేక స్థానిక నాయకత్వం ఆసక్తి చూపడంలో లోపమా? అనే ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. పార్టీ బలోపేతం, శ్రేణుల ఐక్యత కోసం నాయకత్వం ముందుకు రావాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కేసీఆర్ నాయకత్వంపై విశ్వాసం ఉన్న కార్యకర్తలు మండలంలో కనీసం ప్రతీకాత్మకంగా అయినా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు.

## మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి ని కలిసిన గడ్డపోతారం మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు

**జిన్నారం మేజర్ న్యూస్:**



గడ్డపోతారం మున్సిపల్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని చైర్ పర్సన్ గద్దె సుష్మా గణేష్ ఆధ్వర్యంలో నూతన కౌన్సిలర్లు ఆకుల మమతా నవీన్,గండి స్వప్న కుమార్ యాదవ్, అరికల సంధ్యా సురేష్ మంగళవారం బొల్లారంలో మాజీ జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ రోజా రాణిలను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులను రోజా బాల్ రెడ్డి దంపతులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు రోజా బాల్ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు, బొల్లారం మాజీ కౌన్సిలర్ బీరప్ప యాదవ్, కార్యకర్తలు, నూతన పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఉమా సంగమేశ్వర జాతర ఉత్సవాలు





నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట మండల్ బాచేపల్లి గ్రామంలోని ఉమా సంగమేశ్వర ఆలయం వద్ద సోమవారం నిర్వహించిన జాతర ఉత్సవాలలో అన్నదాన కార్యక్రమం కుస్తీ పోటీలను ఘనంగా నిర్వహించిన గ్రామ పెద్దలు ఈ కుస్తీ పోటీలకు పోటీపడేందుకు మలయోధులు మండలాల నుంచే కాకుండా వివిధ జిల్లాల నుంచి కూడా మహారాష్ట్ర కర్ణాటక నుంచి కూడా పాల్గొన్న మల యోధులు ఎన్ని సంవత్సరాల ఈ సంవత్సరంలో చాలా అద్భుతమైన కుస్తీ పోటీలు జరిగాయని వచ్చిన ప్రేక్షకులు అన్నారు ఈ కుస్తీ పోటీలలో కొబ్బరికాయ నుంచి మొదలుకొని ఫైనల్ కుస్తీ 8100 గెలిచిన విజేతలకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# విద్యార్థులలో కనీస విద్యా నైపుణ్యాలను అభివృద్ధి చేయాలి



## మండల విద్యాధికారి శంకర్

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

మంగళవారం రోజున సదాశివపేట పట్టణంలో గల ప్రభుత్వ నూతన ప్రాథమిక(కోహీర్ బేస్) పాఠశాల మరియు రవీంద్ర మోడల్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ప్రాథమిక పాఠశాల కోహిర్ బేస్ లో తరగతి వారీగా తెలుగు మరియు ఇంగ్లీష్ విషయాలను చదివించి వ్రాయించడం జరిగిందని, గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేయించడం జరిగిందని, రవీంద్ర మోడల్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు.మండలంలోని ప్రతి పాఠశాలలో విద్యార్థులకు కనీస నైపుణ్యాలను అభివృద్ధి చేయడం లేదా పెంపొందించడం ఒక ముఖ్యమైన అంశం అని, విద్యార్థులకు ఉపాధ్యాయులు అర్థమయ్యే రీతిలో బోధించి,ప్రతి విద్యార్థిలో తరగతిలో నైపుణ్యం, సామర్థ్యం పెంపొందేలా చూడాలని తెలిపారు. విద్యార్థులు కూడా కనీస అభ్యసన నైపుణ్యాలను, లాంగ్వేజ్, కమ్యూనికేషన్ స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల హెచ్.ఎంలు రాజు,సరిత, టీచర్స్ మరియు సిఆర్పి రాజేశ్వర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# జిన్నారంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

## ముఖ్య అతిథులుగా పాల్గొన్న మున్సిపల్ నూతన చైర్మన్ జనార్ధన్, రాష్ట్ర యువత నాయకులు వెంకటేశం గౌడ్

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపల్ కేంద్రంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం ముందు నిర్వహించిన వేడుకల్లో మున్సిపల్ నూతన చైర్మన్ జనార్దన్, రాష్ట్ర యువత నాయకులు వెంకటేశం గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని నాయకులు, కార్యకర్తలతో కలిసి కెసిఆర్ చిత్రపటంతో ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మొదటినుంచి కెసిఆర్ నాయకత్వంలో సాధించిన విజయాలను కొనియాడారు. మరోసారి జిన్నారం మున్సిపల్ పీఠంపై గులాబీ జెండా ఎగరడం పై సంతోషం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు రాజేష్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఐదు రోజుల శిక్షణ ప్రారంభం

## గ్రామాభివృద్ధి, ప్రజాసేవలపై అవగాహన

**కొండాపూర్ మేజర్ న్యూస్**



కొండాపూర్ మండలంలోని రైతు వేదికలో వార్డు సభ్యులకు ఐదు రోజులపాటు శిక్షణ తరగతులు మంగళవారం ప్రారంభమయ్యాయి. గ్రామాభివృద్ధి, గ్రామ పరిపాలన, ప్రజలకు అందించవలసిన సేవలు అభివృద్ధి కార్యక్రమాలపై అధికారుల ద్వారా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో సౌమ్యశ్రీ ప్రారంభించి, గ్రామస్థాయి పాలనలో వార్డు సభ్యుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు కిషోర్ కుమార్, వాణి, లోకేష్‌లు వార్డు సభ్యులకు వారి హక్కులు, విధులు, బాధ్యతలు గ్రామ అభివృద్ధిలో తీసుకోవాల్సిన చర్యలపై వివరణాత్మకంగా తెలియజేశారు.గ్రామాల్లో పారదర్శక పాలన, సమర్థవంతమైన సేవల అందింపు కోసం ఈ శిక్షణ ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# కౌన్సిలర్లను సన్మానించిన మిత్రబృందం

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన 9వ వార్డు కౌన్సిలర్ శ్రీలత శ్రీశైలం, 10వ వార్డు కౌన్సిలర్ శైలేష్ రెడ్డి, 31 వ వార్డు కౌన్సిలర్ సతీష్ రెడ్డి లను వారి మిత్రబృందం మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టకాలంలో అండగా నిలిచిన మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. తమ తమ వార్డుల అభివృద్ధికై కృషి చేస్తామని నిరంతరం ప్రజాసేవలో ఉంటూ సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ రెడ్డి వారి మిత్ర బృందం పాల్గొన్నారు.



# వార్డును అని రంగాల్లో అభివృద్ధి చేస్తా 29వ వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



మున్సిపల్ ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిపించిన 29వ వార్డు ప్రజలకు కౌన్సిలర్ బేగరి శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం సాయంత్రం వార్డులో భారీ ర్యాలీతో ప్రజలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డును వచ్చే ఐదేళ్లలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని. వార్డులో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్యం యువతకు ఉపాధిపై దృష్టి పెడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కే. చంద్రశేఖర్ గారి జన్మదిన సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారి ఆదేశాల మేరకు సంగారెడ్డి పట్టణంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి కెసిఆర్ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూడ ప్రజలు మళ్లీ "కారే కావాలి" అని కోరుకుంటున్నారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ప్రజాభిప్రాయాన్ని స్పష్టంగా తెలియజేశాయని, పంచాయతీ మరియు మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రజల మనసులను గెలుచుకుందని పేర్కొన్నారు.పోలీస్ అండ, డబ్బుల ప్రభావంతోనే మున్సిపల్ చైర్మన్ పదవి దక్కిందని ఆరోపించారు. డబ్బుల ప్రభావం, పోలీసుల అత్యుత్సాహం మధ్య వచ్చిన ప్రజా తీర్పును బిఆర్ఎస్ పార్టీ షిరసావహిస్తుందని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీకి చెందిన పది మంది కౌన్సిలర్లు ఎమ్మెల్యే గారి సహకారంతో పట్టణ సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నారని, ఇచ్చిన హామీ మేరకు ప్రతి వార్డుకు రూ. 8 కోట్లు మంజూరు చేసే వరకు నిరంతరం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ఆలోచిస్తున్నారుడ కెసిఆర్ గారి తిరిగి రాక ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు హక్కీమ్, డా. శ్రీహరి, పట్టణ అధ్యక్షులు ఆర్. వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, మధుసూదన్ రెడ్డి, విఠల్, మల్ల గౌడ్, రామప్ప, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ అంజాద్, యువత అధ్యక్షులు వాజిత్, శ్రవణ్ రెడ్డి, కౌన్సిలర్లు కొత్తపల్లి శ్రీకాంత్, జలందర్, లాడే మనిలా మల్లేశం, నక్క మంజులత నాగరాజ్ గౌడ్, పొన్న రాజేందర్ రెడ్డి, పొన్న దశరథ్ రెడ్డి, శ్రీకాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ లో మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ గారి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి .శ్రీ.కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి 72 వ జన్మదిన వేడుకలు రాయికోడ్ లో మండల కేంద్రంలోని వద్ద మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా నిరహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చేవెళ్ల విఠల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ రథ సారధి, 4 కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ జాతిపిత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి .శ్రీ. చంద్రశేఖర్ రావు గారు నిండు నూరేళ్లు ఆనందం జీవించాలని కోరుకుంటూ పుట్టినరోజు వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని ఘనంగా సంబరాలు నిర్వహించారు ఈయొక్క కార్యక్రమంలో మండల వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ఎంపిటిసిలు నాయకులు కార్యకర్తలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా సాగిన 15వ సామాజిక తనిఖీ ప్రజా దర్బార్

## 25 వేల రికవరీ డబుల్ జాబ్ కార్డులపై అధికారుల స్పష్టం




**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో 15వ సామాజిక తనిఖీ ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి అడిషనల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఈ. బాలరాజ్ అధ్యక్షత వహించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ అధికారులు, సామాజిక తనిఖీ సిబ్బంది పాల్గొని ఉపాధి హామీ పనులపై విస్తృతంగా చర్చించారు.

**డబుల్ జాబ్ కార్డుల వల్లే రికవరీ**

ఉపాధి హామీ పథకంలో డబుల్ జాబ్ కార్డులు ఉన్న కారణంగా 25 వేల రికవరీ చేసినట్లు డీఆర్డీఏ అధికారులు వెల్లడించారు. మాస్టర్ రోల్ వివరాలు, గ్రామాలలో చేపట్టిన పనులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.

**తప్పులు పునరావృతం కాకూడదని హెచ్చరిక**

ఎక్కడైనా లోపాలు తలెత్తితే మళ్లీ అలాంటి తప్పులు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. భవిష్యత్తులో పారదర్శకంగా పనులు నిర్వహించాలని సూచించారు.

**సర్పంచుల గైర్హాజరు చర్చ నీయాంశం**

ఈ కార్యక్రమానికి చాలా మంది సర్పంచులు హాజరు కాలేదు. నాలుగైదు మంది సర్పంచులను మినహాయిస్తే మిగతా వారంతా హాజరు కాలేదు. ప్రజా దర్బార్ వంటి కీలక సమావేశానికి సర్పంచులు రాకపోవడం మండలంలో చర్చ నీ అంశమైంది ఎప్పటిలాగే సామాజికతనికి ప్రజాదర్బార్ కార్యక్రమం సాదాసీదాగా జరిగింది ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఏపీ డి పూజ. సహాయ విజిలెన్స్ అధికారి ఎస్ నాగేశ్వరరావు. ఎంపీడీవో సౌమ్యశ్రీ . ఏపీఓ వీరప్ప సామాజిక తనిఖీ ఎస్ఆర్పి ముత్తయ్య గ్రామపంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది టీఏలు ఫీల్డ్ అసిస్టెంట్లు అధికారులు పాల్గొన్నారు

# వార్డు ప్రజలకు రుణపడి ఉంటా 7వ వార్డు కౌన్సిలర్ మొగుళ్ళ వంశీ యాదవ్



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

మున్సిపల్ ఎన్నికల్లో అఖండ మెజారిటీతో గెలిపించిన 7వ వార్డు ప్రజలకు కౌన్సిలర్ మొగుళ్ల వంశీ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం వార్డులో భారీ ర్యాలీతో ప్రజలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డును వచ్చే ఐదేళ్లలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని. వార్డులో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్యం యువతకు ఉపాధిపై దృష్టి పెడతామని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆశీస్సులతో వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కృషి చేసినటువంటి నాయకులను ఘనంగా సన్మానించిన పులిమామిడి మమత రాజు



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట పట్టణానికి చెందిన సాధారణ ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించడానికి అహర్నిశలు కృషి చేసినటువంటి కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ చెర్యాల అంజన్న, టీజీసీడీసీ చైర్మన్ గడీల రాంరెడ్డి మండల అధ్యక్షులు చాట్ల సిద్దన్న, రేజింతల్ సర్పంచ్ ఆశి రెడ్డి, ఆత్మకూర్ సర్పంచ్ వడ్ల నిఖిత బింబాధర్ చారి లను మనస్ఫూర్తిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు మరియు 12 వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా గెలుపొందిన పులిమామిడి మమత కలిసి, కాంగ్రెస్ పార్టీ సదాశివపేట పట్టణంలో 16 సీట్లు గెలుపొందడానికి కృషి చేసినటువంటి పెద్దలను 12 వ వార్డు ప్రజలందరి సమక్షంలో వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇట్టి సందర్భంగా పులి మామిడి రాజు మాట్లాడుతూ రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా ఈ విధంగానే ప్రణాళికలు రచించి, కాంగ్రెస్ పార్టీ నాయకులందరం కూడా కష్టపడితే కాంగ్రెస్ పార్టీ విజయ డంకా మోగిస్తుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో వార్డు ప్రజలు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## విజేత దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన అధికారులు

**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ లోని పోలీస్ స్టేషన్లో ఎస్సై చైతన్యకిరణ్,ఇటికేపల్లి సర్పంచ్ తమ్మలి రాజు,తాజా మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి,రైతువేదికలో ఏడిఏ సత్యనారాయణ,రాయికోడ్,మునిపల్లి,వట్ పల్లి మండలాల వ్యవసాయ అధికారులు సారిక,నిత,శ్రీనివాస్ రెడ్డి, మండల వనరుల కేంద్రంలోమండల విద్యాధికారి మణయ్య,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్,కంప్యూటర్ ఆపరేటర్ అనీల్ చారి,సీఆర్పీ దత్తు మరియు నాట్కరి పాండు తదితరులు మంగళవారం విజేత దినపత్రిక 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజేత దినపత్రిక ప్రజాలపక్షాన నిలిచి మండలంలోని సమస్యలను వెలికితీయలని అలాగే ప్రభుత్వ పథకాలు ప్రజల వరకు చేరేలా చూడాలని తెలిపారు.



# అభివృద్ధిపై కాలయాపన చేస్తే..

# మున్సిపల్ పాలకవర్గాన్ని ఎండగడ్తాం

**ఎన్నికల్లో కాంగ్రెస్ కొమ్ముకాసిన..**
**అధికారుల భరతం పడతాం.**
**కౌన్సిలర్ల విజయోత్సవ సభలో..**
**బీ.ఆర్.ఎస్ నేతలు సుప్రభాత్ రావు ,జితేందర్ గౌడ్.**







**రామాయంపేట,(మేజర్ న్యూస్)**

రామాయంపేట మున్సిపల్లో అభివృద్ధి పనులపై నిర్లక్ష్యం చేస్తే పాలక వర్గాన్ని ఇక్కడి కక్కడ అడ్డుకుంటామని బీ.ఆర్.ఎస్ నేతలు సుప్రభాత్రావు, జితేందర్ గౌడ్ లు హెచ్చరించారు. మంగళవారం బీ .ఆర్.ఎస్ కౌన్సిలర్ల విజయోత్సవ ర్యాలీ నిర్వహించిన అనంతరం సిద్ధిపేట చౌరస్తాలో ఏర్పాటైన సభలో వారు మాట్లాడారు. పట్టణ అంతర్గత రహదారి వెడల్పు,పాత హైవే రెండు లైన్ల ధారిగా నిర్మించే విషయంలో కాలయాపన జరిగితే ఆందోళనకు సిద్ధమన్నారు.ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటి రెండేళ్లు దాటింది. రోడ్ల పనులు ఎంత మాత్రం ఆలస్యం చేసినా నిలదీసి అద్దం పెడతామన్నారు.ఇటీవలి మున్సిపల్ ఎన్నికల్లో కొన్ని శాఖల అధికారులు అధికార పార్టీ కొమ్ము కాసారని, వారిని వదల బోమన్నారు.భవిష్యత్తులో అభివృద్ధి పనులపై ఎలాంటి త్యాగాలకైనా తెగించి కొట్లాడుతామని స్పష్టం చేశారు.చివరగా కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేశారు.కార్యకర్తలు బారీగా కదిలొచ్చి సంబురాలు జరుపు కున్నారు.దీనిలో కౌన్సిలర్లు చౌదరి చరిత,కొక్క ప్రవీణ్ ,మద్దెల మాధవి, ఉమా, అహ్మద్,అల్లాడి వెంకటి, వినయ్,మద్దెల రమేష్, మంగలి బాలు,భాను , శ్రీకాంత్ సాగర్, స్వామి, సుభాష్, నీల రాజు,బాదం శ్రీను,సురేష్ నాయక్ లు ఉన్నారు.

# ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్....**

మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం 72వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారు. మంగళవారం కుల్చర గ్రామంలో ఘనంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు ఏర్పాట్లు ఘనంగా చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు ఆయన రాజకీయ ప్రస్థానం, నాయకత్వాన్ని గుర్తుచేసు కుంటూ కార్యక్రమాలు చేపడుతున్నారు. 1954 ఫిబ్రవరి 17న సిద్ధిపేట జిల్లా చింతమడక గ్రామంలో జన్మించిన కేసీఆర్ యువ కాంగ్రెస్‌తో రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 80 దశకంలో కేసీఆర్ తెలుగుదేశం పార్టీలో చేరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పలుమార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేశారు. డిప్యూటీ స్పీకర్‌గానూ బాధ్యతలు నిర్వర్తించారు. 2001లో తెలంగాణ రాష్ట్ర స్థాపన లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సమితిని ఏర్పాటు చేశారు. అదే పార్టీ తర్వాత బీఆర్ఎస్‌గా మారింది. జాతీయ స్థాయిలో తెలంగాణ అంశం ప్రాధాన్యం తగ్గిన సమయంలో కేసీఆర్ ఆందోళనలు, చర్చలు, ప్రజా చైతన్య కార్యక్రమాల ద్వారా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారు. 2009లో చేపట్టిన నిరాహార దీక్ష ఉద్యమానికి కీలక మలుపు తీసుకొచ్చింది. దాని తర్వాత కేంద్రం రాష్ట్ర విభజన ప్రక్రియ ప్రారంభించింది. 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ఆ రోజు కేసీఆర్ తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 2014 నుంచి 2023 వరకు రెండు సార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన ఆయన సాగునీరు, సంక్షేమం, మౌలిక వసతులపై దృష్టి పెట్టారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి కార్యక్రమాలు చేపట్టి తాగు, సాగు నీటి సమస్యలు తగ్గించేందుకు అమలు చేశారు. రైతు బంధు కళ్యాణ లక్ష్మివంటి పథకాలు ప్రభుత్వ విధానాల్లో ప్రధాన భాగమయ్యాయి. కొల్చారం గ్రామంలో కెసిఆర్ మాజీ సీఎం జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన కుల్చారం బిఆర్ఎస్ పార్టీ గ్రామం అధ్యక్షులు దుర్గ ప్రసాద్ గౌడ్ కొల్చారం ఉప సర్పంచ్ కోరంపల్లి గోపి కొల్చారం మాజీ సర్పంచ్ రాజా గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ అంజని పుత్ర. కొల్చారం బిర్ఎస్ యువత అధ్యక్షులు వార్డ్ మెంబర్ వనమాల శ్రీధర్ వార్డు సభ్యులు చింతల కృష్ణ సత్యనారాయణ గడ్డం యాదగిరి ఎర్రోళ్ల శ్రీను సత్యనారాయణ పాంద్ర వెంకటేశం శ్రీను ఎం సత్యనారాయణ ముత్యం అనిల్ భద్ర మంగలి సిద్ధిరాములు దోమకొండ సత్యం సుదర్శన్ బొల్లి శేకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.



# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



**నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర సాధకుడు కెసిఆర్ 72వ జన్మదిన వేడుకలను మంగళవారం నర్సాపూర్ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పంబల్ల బిక్షపతి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన నర్సాపూర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నివాసంలో టిఆర్ఎస్ నాయకులు మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేస్తూ కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మధుకర్ రెడ్డి, నర్సా గౌడ్, జీవన్ రెడ్డి, రవి గౌడ్ తదితర టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా కెసీఆర్ జన్మదిన వేడుకలు

**పెద్దశంకరంపేట . మేజర్ న్యూస్**



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను పెద్దశంకరంపేటలో ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం స్థానిక మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ నివాసంలో మండల బీఆర్ఎస్ నాయకులు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు కలిసి కేక్ కట్చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. పేటలోని ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.. ఈ కార్యకర్మంలో మండల బీఆర్ఎస్ నాయకులు. పేట మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ,, జంగం రాఘవులు, బీ దత్తు. నరసింహ చారి. శంకర్ గౌడ్, అంజయ్య, అశ్విన్. అధిక సంఖ్యలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు..

# వైభవంగా రథోత్సవం.



**పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్**

మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా పెద్ద శంకరంపేట మండల పరిధిలోని గొట్టిముక్కుల లో ఆత్మ లింగేశ్వర స్వామి దేవాలయం చుట్టూ సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా రథోత్సవం నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన రథంపై స్వామివారి ఉత్సవ విగ్రహాలు ఉంచి వేద బ్రాహ్మణ పండితుల మంత్రచారణలతో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భక్తులు రథోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు..

# విద్యుత్ షాక్ తో ఇల్లు దగ్ధం





**నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్.....**

విద్యుత్ షాక్ తో తో ఫ్రిజ్ పేలి ఇల్లు దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గొల్లపల్లి గ్రామానికి చెందిన సార సంతోష చికెన్ సెంటర్ నడుపుతూ జీవనం సాగిస్తుంది మంగళవారం శివంపేటలోని ఓ దేవాలయానికి దర్శనం కోసం కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి తాళం వేసి వెళ్లడం జరిగింది అదే రోజు మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ఇంట్లో విద్యుత్ షాక్ తో ఫ్రిడ్జ ఒక్కసారిగా పేలడంతో ఇంట్లో మంటలు వ్యాపించినందున వస్తువులు దగ్ధమై ఇల్లు కట్టుకునేందుకు తెచ్చి పెట్టుకున్న నగదు సైతం మంటలో కాలి బూడిదైందని బాధితురాలు వాపోయారు నగదు ఇంట్లో దద్దమైన సామాగ్రి సుమారుగా 5 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని వారు బోరున విలపించారు ఇంటి నుండి పొగలు రావడంతో చుట్టుపక్కల వారు పొగలను గమనించి అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు ప్రభుత్వం తరపున నష్టపోయిన బాధితురాలకు ఆర్థిక సాయం అందజేసి ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ ఉసిరిక పల్లి లక్ష్మీ ఆంజనేయులు గౌడ్ గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు

# చల్మెడలో గ్రూప్ 1 ట్రైనీ అధికారుల బృందం పర్యటన

**రామాయంపేట మేజర్ న్యూస్**



చల్మెడ గ్రామానికి ఆరు గురు గ్రూప్ 1 అధికారులు తమ శిక్షణలో క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా గ్రామంలో వివిధ ప్రభుత్వ శాఖల పని తీరును మరియు సమస్యలను అనగా పంచాయతీ రాజ్ , పోలీస్, రెవెన్యూ, అగ్రికల్చర్, విద్య, వైద్యం, అంగన్వాడీ మరియు మహిళా సంఘాల పనితీరును గ్రామ స్థాయి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మెన మల్లేష్, ఉపసర్పంచ్ ఆకుల మహేందర్, ఎంపిడిఓ రాజిరెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకట నర్సింహరెడ్డి, వార్డు మెంబెర్స్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రీతి, గ్రామ పాలన అధికారి స్వప్న, ఏఎన్ఎమ్ నిర్మలా, ఏంఎల్ హెచ్ పి సౌజన్య, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్స్ , మహిళా సంఘం సభ్యులు, కార్యదర్శులు మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్ , ప్రేమ, భాగ్యలక్ష్మీ, రాములు, చంద్రహాస్ , కారోబార్ రమేష్, ఫీల్డ్ అసిస్టంట్ భిక్షపతి, గ్రామ పంచాయతీ సిబ్బంది, మరియు గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

# సొసైటీ ఏర్పాటు కోసం వినతి

**రామాయంపేట మేజర్ న్యూస్**



నూతన సొసైటీ ఏర్పాటు చేయాలని గ్రామాల సర్పంచులు డీసీవో కరుణాకర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ మేరకు నిజాంపేట మండలం నస్కల్, నగరం, నంద గోకుల్ గ్రామాలకు సొసైటీ లేకపోవడం వల్ల రామాయంపేట సొసైటీ పై ఆధార పడవలసి వస్తుందని తమ సొసైటీ తమకు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాను ప్రకాష్ రెడ్డి, నాతి అంజమ్మ లక్ష్మా గౌడ్, సుశీల సురేష్, మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధరాములు, ఉడెపు కృష్ణ, లింగం, లింగం గౌడ్, రవి, కుమార్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

## మున్సిపల్ చైర్ పర్సన్ బొంది రజిని, మున్సిపల్ వైస్ చైర్మన్ కొక్కొండ సమత కాశిరెడ్డి

**తూప్రాన్ మేజర్ న్యూస్**

తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని స్థానిక మాజీ మున్సిపల్ కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 72 వ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ బొంది రజిని, మరియు వైస్ చైర్మన్ కొక్కొండ సమత కాశిరెడ్డి, పాటు కౌన్సిలర్లు మండల పార్టీ అధ్యక్షులు బాబుల్ రెడ్డి, చెలిమెల రాములు, రాథోడ్ జయపాల్ నాయక్, రాములు, సత్య లింగం, ఐలేష్ యాదవ్, బొడ్డు లావణ్య, టిఆర్ఎస్ నాయకులు కలిసి కేక్ కట్ చేసి స్వీటు పంపిణీ చేస్తూ కేసీఆర్ జన్మదిన వేడుకలను జై కేసీఆర్ జై హరీష్ రావు జై ప్రతాప్ రెడ్డి అంటూ భారీ నినాదాలతో కేసిఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో నాయకులు యావపూర్ మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, పసుల నారాయణ, ఉపేందర్, నాని వెంకట్, నాగరాజు,



# ప్రతి ఒక్కరు భక్తి భావం పెంపొందించుకోవాలి. మాధవానంద సరస్వతి స్వామి.



**పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్**

ప్రతి ఒక్కరు భక్తి భావం పెంపొందించుకోవాలని తొగుట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి పేర్కొన్నారు. మంగళవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి ఆలయంలో మాధవానంద సరస్వతి స్వామి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలని తోటి వారికి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఆధ్యాత్మిక చింతన తోనే మానసిక ప్రశాంతత లభిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పరమేశ్వర్ రెడ్డి రాయిని మధుసూదన్. కోశాధికారి రాజశేఖర్ రెడ్డి... సభ్యులు సీతారామారావు గాండ్ల సంగమేశ్వర్. భక్తులు తదితరులు పాల్గొన్నారు..



# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**రేగోడు మేజర్ న్యూస్:**

మండల కేంద్రమైన రేగోడు బస్టాండ్ లోని గాంధీ చౌక్ వద్ద మంగళవారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుంకే రమేష్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, మాజీ ఎంపీటీసీ నర్సింలు, మాజీ కోఆప్షన్ సభ్యులు మొయిజోద్దీన్, చంద్రశేఖర్ యాదవ్,లు పార్టీ శ్రేణులతో కలిసి టపాసులు కాల్చి ,కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకొని కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేందర్ ,మాజీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు రవీందర్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు వినోద్ కుమార్, మాజీ సర్పంచ్ బదాన పల్లి నర్సింలు, రాచోటి సుభాష్,బాలయ్య, నర్సింగ్ రావు,గుర్నాథ్ రెడ్డి ,రాజ్ కమల్ ,కృష్ణమూర్తి యాదవ్, దశరథ్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# బస్సులు నడపాలని వినతి

**రామాయంపేట మేజర్ న్యూస్**



గత రెండు సంవత్సరాల నుండి గ్రామాలకు బస్సులు నడపాలని నిజాంపేట మండలం నస్కల్, నందగోకుల్, నగరం గ్రామాల సర్పంచ్లు వినతి పత్రం డీఎం కార్యాలయం లో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాల నుండి తమ గ్రామాలకు బస్సు సౌకర్యం లేదని దీంతో గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని వాపోయారు. గ్రామాల బస్సులు నడిపించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు భాను ప్రకాష్ రెడ్డి, సుశీల సురేష్, అంజమ్మ లక్ష్మా గౌడ్, ఉప సర్పంచ్ మ్యాదరి కుమార్, మాజీ ఎంపీటీసీ రవి, ఉడెపు కృష్ణ, పిట్ల రమేష్, చాకలి స్వామి తదితరులు ఉన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

## తెలంగాణ జాతి పిత కెసిఆర్

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సారా రామా గౌడ్



**కౌడిపల్లి మేజర్ న్యూస్:**
మండల కేంద్రమైన కౌడిపల్లిలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షుడు సార రామ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు సారా రామ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ జాతి పిత కెసిఆర్ అని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాదించేందుకు కెసిఆర్ తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడని అన్నారు. కెసిఆర్ ని జాతిపిత అంటే కాంగ్రెస్ నాయకులు ఓర్వలేకపోవడం విడ్డూరమన్నారు. యావత్ తెలంగాణ ప్రజలను ఏకతాటిపైకి తెచ్చి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహానేత తెలంగాణ జాతిపిత కాదా అని ప్రశ్నించారు. ప్రత్యేక రాష్ట్రంగా మారిన తెలంగాణను అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి కేసీఆర్ ఎన్నో మంచి మంచి పథకాలను ప్రవేశపెట్టి బంగారు తెలంగాణ గా మార్చిన గొప్ప నేత అని కొనియాడారు అలాంటి నేత ఆయురారోగ్యాలతో పది కాలాలపాటు బాగుండాలని భగవంతుని కోరుకున్నట్లు చెప్పారు. ఇప్పటికి ప్రజలు కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలను నిలబెట్టుకోలేక ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందని కాంగ్రెస్ ప్రభుత్వానికి పతనం ప్రారంభమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిలుముల దుర్గారెడ్డి , అమర్ సింగ్ రాథోడ్ , బాన్సువాడ మైపాల్ రెడ్డి, నాయకోటి లింగం, మాజీ వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా, సర్పంచులు శివానందరెడ్డి, శ్రీనివాస్ , ఎల్లం ,రవి యాదవ్, సుమలత, నాయిని సత్యం గౌడ్, కుత్బుద్దిన్, సతీష్, యువ నాయకులు పోల నవీన్ కుమార్, మంగళపర్తి సందీప్ కుమార్, బాలగోని సంతోష్ గౌడ్,మాజీ సర్పంచులు తాటి నర్సింలు ఉపసర్పంచులు బెస్త అనిల్ కుమార్, రామాంజనేయులు, తాటి ఆంజనేయులు, అశోక్ గౌడ్ గాదే సత్యనారాయణ, పురుషోత్తం, సోషల్ మీడియా రవి సాగర్, నాయిని మహేష్ గౌడ్, గాదె మల్లేశం, నాయకులు సంతోష్ గౌడ్ , తాటి శేకులు, యాదుల్ ,మద్రి శ్రీనివాస్ ,పోచయ్య , వెంకన్న, సుధాకర్, మంత్రి యాదగిరి వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రదాత కెసిఆర్



**కొల్చారం సూర్యమేజర్ న్యూస్.....**
మెదక్ జిల్లా కొల్చారం మండలం కేంద్రంలో ఘనంగా తెలంగాణ ప్రదాత మాజీ సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు రాదనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన కెసిఆర్ తెలంగాణ ప్రదాత అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు లాంగ్ లీవ్ కెసిఆర్ అంటూ బి ఆర్ ఎస్ నాయకులు పెద్ద ఎత్తు న జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. కొల్చారం మండలం కేంద్రంలో ని ప్రధాన రహదారి 756డి ఆవరణలో కేక్ కట్ చేసి టపాకాయలుపేల్చి ఘనంగా జరుపుకున్నారు అనంతరం కొల్చారం ఆరోగ్య కేంద్రంలో రోగులకు మరియు కస్తూరిబా బాలికల పాఠశాలలో పండ్లు పంచారు తెలంగాణ ప్రదాత కెసిఆర్ లాంగ్ లీవ్ కెసిఆర్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో కొల్చారం మండలం అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ యువత విభాగం అధ్యక్షు లు సంతోష్ రావు సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రవితేజ రెడ్డి వివిధ గ్రామాల నూతన సర్పంచులు ఆంజనేయులు మరియు మాజీ సర్పంచులు కరెంట్ రాజా గౌడ్. ఆశన్న గారి కిష్టయ్య. మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ.సావిత్రి. కొల్చారం మాజీ జడ్పిటిసి మేఘమాల సంతోష్. ఎంపీపీ మంజుల కాశీనాథ్. బాగా రెడ్డి. విట్టల్. వివిధ గ్రామాల అధ్యక్షులు శ్రీకాంత్ .సోమ నర్సింహులు. అన్వేష్ గౌడ్. వివిధ గ్రామాల వార్డు మెంబర్ లు చింతల కృష్ణ. గడ్డం యాదగిరి .నేరెళ్ల సత్యనారాయణ. శేకులు. గ్యాస్ కృష్ణ. ఎర్రోళ్ల శీను. పాంద్ర వెంకటేశం శ్రీను. భాస్కర్. ముత్యం అనిల్ కుమార్. భద్ర. గోపి. ధనరాజ్. మంగలి సిద్దు. వివిధ పార్టీ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రారంభమైన స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాలు

## మొక్కలు నాటిన సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి.ప్రదీప్ కుమార్



**జిన్నారం మేజర్ న్యూస్:**
బొల్లారం డివిజన్ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షన్ 2025-26 కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి.ప్రదీప్ కుమార్ పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలో మొక్కలు నాటారు. అనంతరం స్థానికులకు స్వచ్ఛత అంశాలపై అవగాహన కల్పించారు. స్థానికంగా కొబ్బరి బొండం దుకాణదారులతో సమావేశం నిర్వహించి రోడ్లపైన ఖాళీ ప్రదేశాల్లో విచ్చలవిడిగా వేయవద్దని సూచించారు. వాడిన కొబ్బరి బోండాలను అక్కడే డంపు చేసి తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. డివిజన్లో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు మద్దతుగా నిలవాలని స్వచ్ఛత కార్యక్రమాలకు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డి ఈ వెంకటరమణ, ఏఈ తిరుమలేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# తునికి ఎం.జే.పీ.టి.బీ.సీ.డబ్ల్యూ.ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థికి జేఈఈ మెయిన్స్‌లో 91.2 పర్సంటేజ్

## కళాశాల ప్రిన్సిపాల్ హరిబాబు వెల్లడి



**కౌడిపల్లి మేజర్ న్యూస్:**
కౌడిపల్లి మండల కేంద్రం తనికి గ్రామ పరిదిలోగల ఎంజేపీటిబీసీడబ్ల్యూఆర్ జూనియర్ కళాశాల విద్యార్థికి జేఈఈ మెయిన్స్‌లో 91.2 పర్సంటేజ్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ హరి బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులో మాట్లాడుతూ విజయ్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం (ఎంపీసీ) 20242026 బ్యాచ్‌కు చెందిన వాడని కష్టపడి చదివి జేఈఈ మెయిన్స్ (సెషన్I)లో 91.2 పర్సంటేజ్ సాధించి ప్రతిభ కనబరిచాడనీ, తన విద్యా ప్రస్థానంలో గొప్ప విజయమని ప్రిన్సిపాల్ కొనియాడారు. విజయ్ కుమార్, కన్నెబోయిన శేకులు మరియు కన్నెబోయిన లక్ష్మి దంపతుల కుమారుడు. ఆయన మెదక్ జిల్లా, కుల్చారం మండలం, వెంకటాపూర్ గ్రామానికి చెందినవాడనీ తెలిపారు. తన విజయంపై తల్లిదండ్రులు గర్వంగా ఉన్నారని విద్యార్థి విజయ్ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది కలిసి విద్యార్థిని శాలువాతో సత్కరించి అభినందిస్తూ అతని భవిష్యత్తు విజయయాత్రకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ పాల్గొన్నారు.